

# కర్కాటక రాశి ఫలితములు

**పునర్వసు 4వ పాదము (హి)**
**పుష్యమి 1,2,3,4 పాదములు (హు, హే, హో, డా)**
**ఆశ్రేష 1,2,3,4 పాదములు (డీ, డూ, డే, డో)**

**ఆదాయం-11 వ్యయం-8 రాజయోగం-5 అవమానం-4**

కర్కాటకరాశి వారికి ఈ సం॥ **గురువు** ఏప్రిల్ 21 వరకు మీనం(భాగ్యం) లోను తదుపరి సం॥ చివరి దాకా మేషం(దశమం) లోను సంచరిస్తు వ్యతిరేకఫలితాలు. **శని** సం॥ అంతా కుంభం(అష్టమం) లో సంచరిస్తు వ్యతిరేక ఫలితాలు. అక్టోబర్ 30 వరకు **రాహువు** మేషం(దశమం)లో తదుపరి సం॥ చివరిదాకా మీనం(భాగ్యం) లో సంచరిసూ మిశ్రమఫలితాలు. అక్టోబర్ 30 వరకు **కేతువు** తుల (చతుర్థం) లోను తదుపరి సం॥ ఆఖరు దాకా కన్య (తృతీయం)లో సంచరిస్తు శుభఫలితాలు. మార్చి 15 2024 నుండి ఏప్రిల్ 23 దాకా **అష్టమ కుజుడు.**

ఈ సం॥ గోచారం పరిశీలింపగా ఈ రాశి స్త్రీ/పురుషులకు 10ఇంట గురురాహువుల వల్ల జీవితంలో కీలక మార్పులు చోటుచేసుకుంటాయి. ప్రథమార్ధంలో కుటుంబ సమస్యలు బాగా ఉంటాయి. పెద్దలతో వివాదాలు, చేయి వృత్తిలో చికాకులు పెరుగుతాయి. అష్టమ శని ప్రభావం బాగా కనిపిస్తుంది. ఎటువైపు చూసినా అన్నీ సమస్యలే. ఆర్థిక విషయాలలో మీ నిర్ణయాలవల్ల కొన్ని సమస్యలు వచ్చి తగ్గుతాయి. ప్రయాణాలలో జాగరూకత అవసరం. ఆరోగ్య సమస్యలకు మంచి ఔషధం కోసం బాగా తిరగవలసి వస్తుంది. అన్నీ ఆలస్యంగా జరుగుతాయి. వివాహ ప్రయత్నాలు ఆలస్యం అవుతాయి. మంచి సంబంధం కోసం బాగా శ్రమించాల్సి వస్తుంది. సమయానికి ఆశించిన ఋణం దొరకదు. కోర్టు సమస్యలు అన్ని వాయిదాలే ఎక్కువ. విదేశీ ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

ఉద్యోగులకు తరచూ పనిలో మార్పులు ఉంటాయి. వాటికి తగ్గట్టుగా వేగంగా పనిచేయలేక ఒత్తిడికిలోనవుతారు. అవసరానికి మించి ఎక్కువ గంటలు పనిచేస్తారు. అయిన పనులు పూర్తవవు. స్థానచలనం ప్రతికూలంగా ఉంటూంది. స్వస్థలం కాకుండా అన్యప్రదేశంలో పనిచేసేవారికి అనుకూలత బాగా ఉంటుంది. స్థానచలనం అనుకూలంగా ఉంటూంది.

వ్యాపారస్థులు 10ఇంట గురురాహువుల వల్ల నూతన విధానాలు అవలంబిస్తారు. ఆశించిన లాభం అనుకున్న సమయానికన్నా ఆలస్యంగా వస్తుంది. మధ్యలో ఏమైన నష్టపోతామా, దివాళాతీయాలా అని భయాందోళన కలుగుతుంది. కానీ సహనంతో తగు జాగ్రత్తలు తీసుకుని సమస్య అధిగమిస్తారు. ఫైనాన్స్ వారికి ఇబ్బందులు ఎక్కువ.

రాజకీయ నాయకులకు ఆశించిన పదవులు రావు. వేరేవి వస్తాయి. వాటితో సర్దిపెట్టుకోవలసి ఉంటుంది. మీ పదవులకు ఎసరు పెట్టేవారు ఎక్కువౌతారు. కానీ జనబలాన్ని నమ్ముకోవటం వల్ల మీ స్థానం కాపాడుకో గలుగుతారు. తోబుట్టువుల సహకారం లభిస్తుంది. భూవిషయాలలో చిక్కుకుంటారు. వాటినుండి బహటపడటం కష్టం అవుతుంది. విద్యార్థులకు మిశ్రమ ఫలితాలు ఉన్నాయి. ఆశించినంత గొప్ప ఫలితాలు రావు, మధ్యస్థ ఫలితాలు వస్తాయి. ఇతరప్రదేశాలలో విద్యాభ్యాసం చేయవల్సి వస్తుంది. ఉన్నత విద్యా ప్రయత్నాలు అనుకూలిస్తాయి. విదేశీ ప్రయత్నాలు ఆలస్యంలేకుండా వేగంగా చేయటం వల్ల మంచి విద్యాలయంలో స్థానం పొందుతారు.

రైతులకు ఇబ్బందులు ఎదురవుతాయి. పెద్దల సలహా అవసరం. పంట చేతికి ఆలస్యంగా వస్తుంది. చిరు ధాన్యాలు మంచిరాబడి ఇస్తాయి. పశుసంబంధవ్యాపారాలలో ఇబ్బందులు ఎదురౌతాయి. మత్స్యకారులకు అధికలాభాలు వస్తాయి. సేంద్రియ విధాన వ్యవసాయం వల్ల రెండొవ పంట కూడా ఫలిస్తుంది. సొంత విత్తనాలు వాడటం మంచిది.

**స్త్రీలకు** ప్రత్యేకత ఏమనగా ధీర్గకాలిక సమస్యలపై దృష్టిపెట్టి వాటిని పరిష్కరించాలి అని ప్రయత్నిస్తారు. ఒకవైపు ఉద్యోగంలో ఒత్తిడి, మరోవైపు కుటుంబ ఒత్తిడి తట్టుకుని వెళ్ళటం కష్టమవుతుంది. సరైన సహాయం అందదు. గర్భిణీలు ఆరోగ్య విషయంలో జాగ్రత్త వహించాలి. గర్భరక్షాస్తోత్ర పారాయణ, శివాలయంలో ప్రదక్షిణలు వల్ల మేలు కలుగుతుంది.

**పునర్వసు నక్షత్రం:** అన్నివైపుల నుండి సమస్యలు, నిరుత్సాహం ఉంటుంది. వృద్ధులసేవ వల్ల ఉపాయం లభిచి మీప్రజతో అమలుచేసి విజయం సాధిస్తారు. ప్రయాణాలవల్ల అలసట, ఆర్థికలాభాలు ఉంటాయి. కొత్త ఉద్యోగవ్యాపారం చేపడతారు, మొదట్లో ఆందోళన సమస్యలు ఉన్నా అన్ని అధిగమిస్తారు. పనితీరు అందరినీ ఆకట్టుకునేవిధంగా ఉంటుంది.

**పుష్యమి నక్షత్రం:** ఓర్పు సహనంతో ప్రయత్నాలు చేస్తూ ఉండండి. నూతన ఉద్యోగావకాశాలు, విదేశీ అవకాశాలు లభిస్తాయి. కుటుంబ సౌఖ్యం, దాంపత్యంలో అన్యోన్యత. వివాహ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. సమాజంలో కీర్తి పేరు ప్రతిష్టలు పెరుగుతాయి. స్థానచలన సూచనలు ఉన్నాయి. ఉన్నతపదవులు చేపడతారు.

**ఆశ్రేషా నక్షత్రం:** మొదల్లో పనులు బాగా మందగించినా నెమ్మదిగా అవకాశాలు వస్తాయి. వ్యాపారనిమిత్త ప్రయాణాలు లాభిస్తాయి. భూవాహన బంగార మూలక స్థిరాస్తిని పెంచుతారు. సుఖవంతమైన కుటుంబ జీవనం గడుపుతారు. దైవదర్శనం వల్ల తేజస్సు పెరుగుతుంది. పనితీరులో పెనుమార్పులు చేస్తారు. కొత్త పనులు విజయవంతంగా పూర్తిచేస్తారు.

**శాంతి:** గురు, శని, రాహువులకు శాంతి చేయించాలి. అవకాశం ఉన్నప్పుడల్లా నవగ్రహశాంతి కూడా చేయిస్తే మంచిది. 'శ్రీమాత్రే నమః' అంటూ ప్రదక్షిణలు చేయండి. శనగలు, నువ్వులతో వండిన అన్నప్రసాదం గురు శనివారాలు దేవాలయంలో పంచడం మేలు.

COPYRIGHTS: **మార్తి. శివరామ యజ్ఞనారాయణ శర్మ సిద్ధాంతి**

TELUGU RASI PHALALU 2023-2024 (YEARLY & MONTHLY) TELUGUCALENDARS.IN | Read Discliamer